

# ప్రహూతి

— రామలక్ష్మి

ఆ రోజు క్లాసులు లేవు. వనజ, నీరజ, ప్రతిమ, బయటకు వచ్చేశారు క్లాసు నుంచి. కాలేజీలోనే గార్డెన్‌లో ఓ మూలగా కూర్చున్నారు. కబుర్లు చెప్పకుంటూ మధ్యలో ఓ రెండు చెట్లకు మధ్యన ఇరుక్కుని సర్దుకుని పరధ్యాస లేకుండా ఏకబిగిని చదువుకుంటున్న ఓ విద్యార్థిని చూసి "ఎవరే ఆ గుడ్‌బాయ్ అలా ఒంటరిగా, ఏకాంతంగా, అదే ధ్యాసలో తెగ చదివేస్తున్నాడు దిక్కు లయినా చూడకుండా బుద్ధిమంతుడి పోజులో" అంది ప్రతిమ వనజని, నీరజని.

"సద్దయా నీ కళ్ళు అతగాడి మీద, అతను చాలా సిన్సియర్, సీనియర్, కాలేజీ ఫస్ట్ వస్తుంటాడు చదువు, ఆటలు, పాటలు, కాండక్ట్‌లోను" అంది నీరజ.

"అసలే నువ్వు అల్లరిపిల్లవి. టీజింగ్ నీ హాబీ, అందరినీ ఆటపట్టించి నట్లు ఆటపట్టించాలని అతగాడి జోలికి పోయావో టాప్ లేచిపొద్ది నీది, బీ కేర్‌ఫుల్ అమ్మడూ... నీ ఆటలు, నీ కన్నూ, నీ అందం అతగాడి దగ్గర ఏం సాగవు!" ఖచ్చితంగా హెచ్చరిస్తూ భయపెడ్తూ అంది వనజ. .

"ఓ అలాగా! అంతటి ప్రవరాఖ్యుడా అతడు! పేరు?"

"వినోద్!" చెప్పింది నీరజ.

"చదువు?" పెద్ద పెట్టున పోజిస్తూ అడిగింది ప్రతిమ.

"ఎం.ఎస్‌సి. ఫైనల్" అంటూ కోపంగా చెప్పింది వనజ.

"చాలు, ఆ వివరాలు చాలు నాకు. ఇక నే చూసుకుంటా, అతగాడి జాతకం" అంటూ మెల్లగా అతనివైపు కి నడిచింది.

"వద్దు ప్రతిమా, వద్దు వెళ్ళకు" అంటున్నా వినిపించుకోలేదు, ప్రతిమ క్షణాల్లో వెళ్ళి అతడిని చేరింది.

"హాయ్ వినోద్..." అంది.

అతను పలకలేదు. వినిపించుకో లేదు. పైకి చూడలేదు. అతని ధోరణిలో అతనున్నాడు.

"హాయ్, గుడ్‌బాయ్ నిన్నే... కాలేజీ బ్యూటీని, కిరీటం పెట్టించుకున్న అందాల ముద్దుగుమ్మని, పిలుస్తుంటే మొద్దబ్బాయిలా పలకవేం?" అంటూ పుస్తకంలాక్కుంది అతని వళ్ళోంచి.

"ఏయ్ ఎవరు నువ్వు? ఎందుకొచ్చావు? ఏం కావాలి?"

"వారెవ్వా, ఏం స్వీట్ వాయిస్, ఏం స్వీట్ పర్సనాలిటీ, ఇదిగో — నీవు నాకు నచ్చావు. నీకు నేను నచ్చానో లేదో నాకనవసరం. But I Love You - so much very much too much". అని యింకా ఏదో అనబోయేంతలో మధ్యన వినోద్ అందుకుని —

"చూడండీ మీరెవరో నాకు తెలీదు. అనవసరంగా ఏదేదో వాగుతున్నారు. I Don't like that dirty words please go" ఆవేశంగా అన్నాడు.

"నా పేరు ప్రతిమ. కాలేజీ బ్యూటీని.."

"అయితే ఏంటంట?"

"అందరూ నేను కావాలనుకుంటూ నా వెంట పడతారు. నీవు కావాలనుకుంటూ నేను నీ వెంట పడు తున్నాను.. ... "

"get out from this place" అరిచాడు వినోద్ అసహ్యంగా ముఖంపెట్టి.

"సరే, నీ మనసులో నాకు ఎలా చోటివ్వవో చూస్తాను. నా ప్రేమను ఎలా త్రోసి పుచ్చుతావో నేను చూస్తాను. ఈనాటి వరకూ ఏది కావాలన్నా సాధించుకోలేదే కాని, ఓడి పోలేదు..." అంటూ చిన్న పిల్లలా మొండితనంతో ఉక్రోషంతో అందులోను తన ఫ్రెండ్స్ దూరం నుంచి చూస్తూ అంతా వింటూ పడపకా నవ్వుతూన్నారనే అవమానంతో ఏడుస్తూ వెళ్ళిపోయింది.

"మెంటల్ కేసులా వుంది... పొద్దున్నే ఎవరి ముఖం చూసి లేచానో" అనుకుంటూ వినోద్ కూడా అక్కడి నుంచి కదిలి వెళ్ళాడు.

* * * * * *

ఓ వారం తరువాత ప్రతిమ విసురుగా వచ్చి ఓ లవ్ లెటర్ వినోద్ పుస్తకాలపై పడేసి పరుగెత్తుకు వెళ్ళి పోయింది. పైగా దూరంగా వున్న ఓ చెట్టు వెనక్కి వెళ్ళి దాక్కుని తొంగి తొంగి చూడసాగింది. వినోద్ అది గమనించాడు. అయినా లెటర్ తీసుకుని చదువుకున్నాడు. "వినోద్ ! Love You. నీవు నిరాకరిస్తే నే చచ్చిపోతా. చచ్చి చూపిస్తా ఆ! నీవు అంగీకరిస్తే సాయంత్రం ఇందిరాపార్కు గేటు దగ్గర నిలబడు. నే వస్తా రోజ్‌కలర్ సారీతో. నా ప్రేమ బెడుసుకొట్టిందో నా చావు ఖాయం"

ఉత్తరం పూర్తిచేసి "హు బెదిరిస్తోందా చస్తానని... ఈ కేసుని నేను డీల్ చేయలేను, వామ్మో ఇది నా కొంపముంచేసి, నా బ్రహ్మచర్యం పాడు చేసేట్లు వుంది" అనుకుంటూ ఎందుకయినా మంచిదని సరాసరి ప్రిన్సిపాల్ రూమ్‌కెళ్ళి ——

"సార్ — ఓ మగపిల్లాడు ఓ ఆడపిల్లని ఏడిపించాడన్న వంకతో అదే నా ఫ్రెండ్‌ని లవ్ లెటర్ రాశాడనేకదా డిబార్ చేసింది. మగపిల్లలే కాదు ప్రేమా — దోమా అంటూ వెకిలివేషాలు వేసేది. ఈ విషయంలో ఆడపిల్లలూ ఏం తీసిపోలేదు. అందుకు ఈ లెటరే సాక్ష్యం. ఈ అమ్మాయి నన్ను అనుమానం వెంటపడుతూ సతాయిస్తోంది. తన అందాన్ని ఎరగ్గా చూపి ఇలా బెదిరిస్తోంది. మరి దీనికి మీ యాక్షన్ ఏమిటి?" అంటూ ఆవేశంగా కోపంగా అరిచాడు. దాంతో అందరూ మూగారు. ప్రిన్సిపాల్ ఆ ప్రశ్నకి జవాబు చెప్పలేక ప్రతిమని పిలిపించాడు. ప్రతిమ ఒప్పకుంది. మరికొందరు కూడా ఆమె తమనీ అలా ఏడిపించిందని, ఏడిపిస్తోందని, టీజింగ్ ఆమె హాబీ అంటూ మా ప్రాణాలు తీస్తోందని చెప్పారు. ప్రిన్సిపాల్ అంతావిని ఆమెని అందరి ముందు కాస్త గట్టిగానే తిట్టి, వార్నింగ్‌లు యిచ్చి "పిచ్చి వేషాలు వేయక చదువుకో. ఈసారికి వదిలేస్తున్నా, మరోసారి ఇలా నీ మీద కంప్లైంట్ వచ్చిందో డిస్‌మిస్ చేసేస్తాను. బీ కేర్

ఫుల్, ఎర్, గెట్ అవుట్!" అంటూ తిట్టారు. ప్రతిమకు కళ్ళనిండా నీళ్ళు తిరిగాయి. ఒక్కసారి కోపంగా వినోద్ వైపుకు చూసి వెళ్ళిపోయింది.

"ఇక వెళ్ళండి మీ మీ క్లాసులకి" ప్రిన్సిపాల్ హూంకరిస్తూ మాట్లాడగా అందరూ కదిలారు అక్కడినుంచి "ఛీ ఛీ. .. వానాటికీ ఆడా – మగా తేడాల్లేకుండా తగలడుతున్నాయి..ఈ పిల్లల చేష్టలు" అంటూ విసుక్కున్నాడు ప్రిన్సిపాల్.

* * * * * *

తెల్లారింది – కాలేజీ ఓపెన్ అయింది. కాలేజీ ప్రాంగణమంతా రణగోలగా, హోలా హలంగా వుంది. ఎక్కడ చూసినా గొడవ గొడవగా వుంది. కళ్ళు తుడుచుకునే వాళ్ళూ, బుగ్గలు నొక్కుకునేవారు అక్కడంతా. అదే సమయంలో కాలేజీలోకి అడుగుపెట్టాడు వినోద్. అక్కడ వాతావరణం చూసి "ఏం జరిగింది" అంటూ అడిగాడు.

"ప్రతిమ చనిపోయింది. సూసైడ్ చేసుకుంది" ఓ విద్యార్థి చెప్పాడు.

వినోద్‌కి నోటమాటరాక కుప్పలా కూర్చుండి పోయాడు.

"ప్రతిమ నిజంగా చనిపోయిందా? ఎవరివల్ల జరిగిందీ ఘోరం..తనవల్ల కాదుకదా? అవును, తనవలనే జరిగిందీ ఘోరం! తనే చేశాడు ఈ పాపం" అని అనుకున్నాడు వినోద్. అతను చాలా సెన్సిటివ్. తల తిరిగిపోయింది. కళ్ళు బైర్లు కమ్మాయి. "ఈ పాపానికి పరిహారం, పశ్చాత్తాపం, ఇదే ఇదే..." అనుకుంటూ చేతికున్న వుంగరంలోంచి డైమండ్ మింగేస్తూ "ప్రతిమా నేనూ వస్తున్నా నీ దగ్గరకు... నీకులేని ఏిందుజీవితం నాకూ వద్దు" అంటూ నేలరాలి పోయాడు ప్రేమికుడు కాని ప్రేమికుడు. అది చూసి అందరూ అతని చుట్టూ మూగి "ఒకరి కోసం ఒకరు "ఆహుతి" అయిపోయారు కదా పాపం!" అనుకున్నారు. అంతకన్నా ఏం చేయలేక.

# భవిష్యద్దర్శనం

## జన్మనక్షత్రం–రాశిని బట్టి పాపాయికి పేరు పెట్టండి!

డా. పి.ఎన్. కృష్ణారెడ్డి, ఎం.బి.బి.ఎస్., ఎమ్మిగనూరు

ప్ర: మా మనుమరాలు ఆధారాలు మీకు పంపి ప్రతివారం ఎదురుచూస్తూనే వున్నాం. నిరాశే ఎదురవుతున్నది. వీలున్నంత త్వరలో ఆమె వివరాలు జ్యోతి ద్వారా తెలుపగలరు.

జ: మీరిచ్చిన ఆధారాల ప్రకారం నైనిత గారి కుమార్తె జాతకం వేసి చూశాం. ఈ జాతకురాలు శ్రవణా నక్షత్రంలో 7.39లో 3వ పాదంలో జన్మించింది. నక్షత్ర శాంతి గాని బాలారిష్టాలు గానీ ఏమీ లేవు. శుభ జననం.

ఈ చిరంజీవికి జ్యోతి, జోన్న వంటి 'జ' కారముతో కూడిన పేర్లు రాణిస్తాయి. వృశ్చిక లగ్న జాతకం. ఇతరుల కోసం సహాయపడుతూ తన జీవితంలో ప్రత్యేకతను నిలుపుకునే మనస్తత్వం. సుందరము, అవయవ సౌష్ఠవము గల చామనచాయ రంగు వుంటుంది. ఒడుదుడుకులున్నప్పటికి యోగదాయక జాతకంగా ప్రతి పని లోను చివరికి విజయాన్ని సాధించగల జాతకంగా చెప్పవచ్చు. నిజాయితీ వీరి కిష్టం. ఆది, సోమ, మంగళ, గురు వారాలు 1,2,3,4 తేదీలు. పసుపు, ఎరుపు, ఆరంజి, క్రీము రంగులు వీరికి లభిస్తాయి. ఆర్థిక స్థానము విద్యారంగంలో అభివృద్ధి నిదానంగా కల్గుతుంది.

ఇతర విశేషములు: ప్రత్యేకంగా జాతకంలో ప్రస్తావించవచ్చును.

సుమతి, సాకాల

ప్ర: మానసిక ప్రశాంతత కోల్పోతున్నాను. మేము ఆర్థికంగా చాలా నష్టపోయాం. మేము కోలుకోగలమా?

జ: మీరు పంపిన జాతక విశేషాలను పరిశీలించాము. మాటలో చేతలోను ఒకప్రత్యేకత గల మనస్తత్వం మీది. బాధ్యతలు చేపట్టి తప్పనిసరిగా బాధ్యులవుతుంటారు. అంత మేధావి మనస్తత్వం అని చెప్పలేకపోయినా స్వతంత్ర్య మేధ గల జాతకమే మీది. మీ మాటలో రాహుగ్రస్తత చోటు చేసుకుంటోంది. అందువల్ల మీ మాటతో మీకే విరోధము ఏర్పడే ప్రమాదముంది. సంయమనం పాటిస్తే అన్నీ చక్కబడతాయి. శ్రీవారికి నీడలా వుండి సలహా చెబుతూ అభివద్ధిలో పయనించగలరు. ప్రతిరోజు సూర్య ధ్యానం చేయండి. 'ఓం సవిత్రేనమః' అనే మంత్రాన్ని జపించండి సూర్యుని ఎదురుగా నిలచి. 97 డిసెంబర్ నుండి అన్నీ చక్కబడతాయి. నీలి రంగు వాడకండి. ఎరుపు రంగు శుభదాయకం. శుభం.

దాక్షాయణి, కాళహస్తి

ప్ర: మా జీవితం ఏ బాటలో పయనిస్తే రాణిస్తుంది. ఇది మీకు అనుకూల కాలమేనా?

జ: మీరిచ్చిన ఆధారాల ప్రకారం మీ జాతకం పరిశీలించాము. డబ్బు సంపాదించాలనే తపన వుంటే గాని సంపాదన నిలవదు. కాని మీ ఇద్దరిలోను, సంపాదన యందు శ్రద్ధ తక్కువనే చెప్పాలి. తృప్తి పడే లక్షణమెక్కువ. స్నేహితులుగా వున్నవారే శత్రువులుగా మారతారు. గోత్రీకుల విషయంలో తగిన జాగ్రత్తలవసరము. మీకు 30వసంవత్సరమునుండి యోగదశ ప్రారంభమవుతున్నది. మీకు తెలియకుండానే ఆధ్యాత్మిక కోణంలో నడిచే ప్రయత్నం చేయగలరు. శ్రమ పడలేని శారీరక తత్వాలు మీ ఇద్దరికీ. కనుక ఫిబ్రవరి 96 నుండి మీకు యోగకాలమని చెప్పాలి.

ముఖ్య గమనిక: పసుపు, తెలుపు, ఎరుపు– వాడండి. బంగారపు ఉంగరము (రాయి లేకుండా) చేయించి ఉంగరపు వ్రేలికి ధరించండి. గురువారం ఆవుకు రెండు అరటిపండ్లు పెట్టండి. మీ ఆలోచనలకు కార్యరూపం. 1997 ఫిబ్రవరి నుండి అని గ్రహించండి.

– ఎ.ఎస్, విశాఖపట్నం

ప్రశ్న: మేము కూడ సంపాదించుకొని ఒక మెట్టు పైన వుండాలని తపన. మా అన్యోన్యత ఫలించి నేను ఉన్నతంగా వుండగలనా? అంటూ వ్రాసిన కుటుంబ సమస్యల లేఖకు జవాబు.

జ: సమిష్టి కుటుంబములో, అందునా పెద్దవాళ్ళుగా వున్నందున ఇలాంటి సమస్యలు తప్పవనే చెప్పాల్సి వుంటుంది. ఒకవైపు శని ప్రవృత్తితో కూడిన నిర్లక్ష్యవైఖరి, బద్ధకము, మరో వైపున కేతు గ్రహ లక్షణాలతో కూడిన తాత్కాలిక ఆలోచనలు. ఏ వృత్తి యందును స్థిరపడనీయని మనస్తత్వం. ఈ రెండింటిని కాలమే చక్కదిద్ది గణనీయం చేస్తుంది. మీలో వున్న పట్టుదలలను తగ్గించుకొని భాగస్వామికి చేదోడుగా వుండండి. శని స్తోత్ర పారాయణం చేయండి. రోజుకు 11 సార్లు (నీలాంజన సమాభాసం). నీలం వాడకండి ఇద్దరూ. వారికి వైఢూర్య ధారణ అనుకూలంగా వుంటుంది. జాతకాలలో సమయాలు ఇవ్వలేదు. ఇస్తే ఇంకా వివరంగా వ్రాసేవాళ్ళం. ఏమైనా మీరు కంగారుపడాల్సిన కాలం ఈ అక్టోబర్ 15 నుండి తొలగుతుంది.

–మాచిరాజు వేణుగోపాల్ & శనగవరపు శ్రీరామమోహనశర్మ, అమరావతి.